# పార్టీ బలోపేతంపై బీఎస్పీ ఫోకస్..

- బీఆర్ఎస్ పార్టీ కుమ్ములాటలను క్యాచ్ చేసుకునేలా ప్లాన్..
- చాకచక్యంగా పావులు కదుపుతున్న రాష్ట్ర ప్రధాన కార్యదర్శి యెర్రా కామేష్
- కొత్తగూడెం అసెంబ్లీ చేరికల కమిటీ చైర్మన్‌గా గుడివాడ రాజేందర్
- నియామక పత్రం అందజేసిన బీఎస్పీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి యెర్రా కామేష్

**శామ్, ఆగష్టు11(కెరటం ప్రతినిధి)**

రాష్ట్రంలో ఎన్నికలు సమీపిస్తున్న వేళ.. భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో పార్టీ బలోపేతంపై బీఎస్పీ ఫోకస్ పెట్టింది. జిల్లాలో నెలకొన్న





బీఆర్ఎస్ పార్టీ కుమ్ములాటలను క్యాచ్ చేసుకునేలా ప్రణాళికలు చేస్తోంది. అందుకు చాకచక్యంగా పావులు కదుపుతున్నారు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి యెర్రా కామేష్. బహుజన్ సమాజ్ పార్టీ కొత్తగూడెం అసెంబ్లీ చేరికల కమిటీ చైర్మన్‌గా ప్యూన్ బస్తీకి చెందిన గుడివాడ రాజేందర్‌ను బీఎస్పీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి యెర్రా కామేష్ శుక్రవారం నియమించారు. స్థానిక పార్టీ కార్యాలయంలో జరిగిన ముఖ్య కార్యకర్తలు సమావేశంలో ఈ మేరకు నిర్ణయం తీసుకున్నారు.కొత్తగూడెం నియోజకవర్గం లో ఎమ్మెల్యే విషయమై టిఆర్ఎస్‌లోని రెండు వర్గాలు కుమ్ములాడుకుంటున్న నేపథ్యంలో నాయకత్వ లోపం స్పష్టంగా కనిపిస్తుందనీ, దీనిని భర్తీ చేసేందుకుగాను ప్రజలకు ప్రత్యామ్నాయశక్తిగా కొత్తగూడెం నియోజకవర్గంలో బీఎస్పీ ఎదుగుతుందని కామేష్ స్పష్టం చేశారు. రానున్న అసెంబ్లీ ఎన్నికలను దృష్టిలో పెట్టుకొని గుడివాడ రాజేందర్ నియామకం జరిగిందని అన్నారు. పార్టీ కోసం, పార్టీ విజయం కోసం పనిచేసే ప్రతి ఒక్కరికి బీఎస్పీ పార్టీలో సముచిత స్థానం ఉంటుందని తెలిపారు. అలాంటి వారికి పార్టీనే గుర్తించి పదవులను ఇస్తుందని స్పష్టం చేశారు. అనంతరం గుడివాడ రాజేందర్ మాట్లాడుతూ తనను అసెంబ్లీ చేరికల కమిటీ చైర్మన్ గా నియమించిన బీఎస్పి రాష్ట్ర చీఫ్ డాక్టర్ ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్,పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి యెర్రా కామేష్ కు కృతజ్ఞతలు తెలిపారు.తనపై నమ్మకంతో బాధ్యతలను ఇచ్చినందుకు కృతజ్ఞతగా కొత్తగూడెంలోని అన్ని వర్గాల ప్రజలను బీఎస్పీకి దగ్గర చేస్తానని తెలిపారు.పెద్ద ఎత్తున పార్టీలోకి అన్ని వర్గాల ప్రజలను తీసుకొని వచ్చి రానున్న ఎన్నికల్లో బీఎస్పీ గెలుపు కోసం కృషి చేస్తానని తెలిపారు. కొత్తగూడెం అసెంబ్లీ చేరికల కమిటీ చైర్మన్‌గా గుడివాడ రాజేందర్ నియామకం పట్ల సాయి,జిల్లా కార్యదర్శి చెనిగారపు నిరంజన్ కుమార్,కొత్తగూడెం పట్టణ అధ్యక్షుడు వంగా రవిశంకర్, అల్లకొండ శరత్, పోలే కనకరాజు, సందేలా సందీప్ తదితరులు అభినందనలు తెలిపారు.



## స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలకు ముమ్మర ఏర్పాట్లు

### గౌరవ కవాతు వందన ముందస్తు సాధన

**శామ్, ఆగష్టు11(కెరటం ప్రతినిధి)**

సింగరేణి కాలరీస్ కార్పొరేట్ ఏరియా ఆధ్వర్యంలో కొత్తగూడెం ప్రకాశం స్టేడియం నందు ఈ నెల 15న నిర్వహించే 77వ స్వాతంత్ర్య దినోత్సవ ప్రధాన వేడుకలలో ముఖ్య అతిథిగా పాల్గొనే సంస్థ చైర్మెన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ ఎన్.శ్రీధర్ ఐఆర్ఎస్‌చే జరిగే జాతీయ పతాకావిష్కరణల వేడుకలో సింగరేణి సెక్యూరిటీ సిబ్బంది, కొత్తగూడెం పట్టణం లోని వివిధ పాఠశాలల విద్యార్థిని విద్యార్థులు, స్కౌట్స్ అండ్ గైడ్స్ , కలర్ పార్టీ, బ్యాండ్ పార్టీ బృందాలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచే గౌరవ కవాతు వందనం(మార్చ్ ఫాస్ట్) కార్యక్రమాల ప్రదర్శనల ముందస్తు సాధన శుక్రవారం ఉదయం 10.30 గంటలకు జిఎం సెక్యూరిటీ బి.ఆర్.దీక్షితులు, చీఫ్ సెక్యూరిటీ ఆఫీసర్ సిహెచ్. శశి ధర రాజు ఆధ్వర్యంలో చేయించారు. సాధన అనంతరం మెరుగయిన మెరుగైన పెరేడ్ సాధన కొరకు తగు సలహాలను సూచనలను అన్ని పాఠశాలల ఉపాధ్యాయులకు తీసుకొనవలసిన మార్పులను, చేర్పులను గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో జిఎం సెక్యూరిటీ బి.ఆర్.దీక్షితులు, చీఫ్ సెక్యూరిటీ ఆఫీసర్ సిహెచ్. శశి ధర రాజు, ఎస్ఓ టు జిఎం సెక్యూరిటీ జే.వేణు మాధవ్, డివై.పిఎం జికే.కిరణ్ కుమార్, సీనియర్ సెక్యూ రిటీ ఆఫీసర్ జాకీర్ హుస్సైన్, స్పోర్ట్స్ సుపర్వైసర్ ఎంసి. పోస్ నెట్, సెక్యూరిటీ ఇన్స్పెక్టర్ స్వామి, సెక్యూరిటీ సిబ్బంధి, సీనియర్ స్కౌట్ లీడర్లు పాల్గొన్నారు.



# రక్షణతో కూడిన బొగ్గు ఉత్పత్తి చేయాలి

- జీరో యాక్సిడెంట్‌తో డంపర్ మెయింటినెన్స్ వర్క్స్ చేయాలి
- డైరెక్టర్ (పి అండ్ పి) జి వెంకటేశ్వర్ రెడ్డి
- జే.వి.ఆర్.ఓ.సి నందు 60 టన్నుల కెపాసిటీ డంపర్ బేస్ వర్క్ షాప్ షెడ్ ప్రారంభం

**శామ్, ఆగష్టు11(కెరటం ప్రతినిధి)**

కొత్తగూడెం ఏరియాలోని జే.వి.ఆర్.ఓ.సి నందు 3.5 కోట్ల వ్యయంతో నిర్మించిన 60 టన్నుల కెపాసిటీ కలిగిన డంపర్ మెయింటినెన్స్ కొరకు ఏర్పాటు చేసిన వర్క్ షాప్ షెడ్‌ను డైరెక్టర్ (పి అండ్ పి) జి వెంకటేశ్వర్ రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా డైరెక్టర్ మాట్లాడుతూ కంపెనీ ఎంతో వ్యయంతో నిర్మించిన బేస్ వర్క్ షాప్ నందు జీరో యాక్సిడెంట్‌తో డంపర్ మెయింటినెన్స్ వర్క్స్ చేయాలని, రక్షణతో కూడిన బొగ్గు ఉత్పత్తి చేయాలని ఆదేశించడం జరిగింది తదనంతరం కోల్ రిసీవింగ్ కాంప్లెక్స్‌ను సందర్శించడం జరిగింది. అక్కడ పనిచేయు చున్న అధికారులకు మరియు ఉద్యోగులకు రక్షణతో కూడిన బొగ్గు చేయాలని ఆదేశించి తదనంతరం జీవీఆర్ సిహెచ్ పి లోని సెకండ్ సైజర్ ఉన్న ఏరియాను సందర్శించి ఉత్పత్తి అయిన బొగ్గు బెల్టు పై రవాణా చేయుటకు



ఎటువంటి అంతరాయం లేకుండా రవాణా చేయడానికి కావాల్సిన చర్యలను పాటించాలని అధికారులకు ఉద్యోగుల కు ఆదేశించడం జరిగింది.

అనంతరం జే.వి.ఆర్. జి.కే.ఆర్, సుశి ఆఫ్ లోడింగ్ వ్యూ పాయింట్ నుండి బొగ్గు ఉత్పత్తి, ఓబి తీయు పద్ధతులను సమక్షించడం జరిగింది. సమావేశపరిచి సంబంధిత సీహెచ్పీ అధికారులతో సమీక్ష నిర్వహించి సిహెచ్పి నందు పనిచేయు కార్మికులకు ఎలాంటి దుమ్ము ధూళి ధ్వని రాకుండా ఉండుటకు గాను తగిన సూచనలు, సలహాలను ఇచ్చినారు. సమంత సి.హెచ్.పి లో ఎక్కడ కూడా దుమ్ము, ధూళి లేకుండా మెయింటైన్ చేయాలని అక్కడ పనిచేయు ఉద్యోగులకు ఆదేశించడం జరిగినది. ఈ కార్యక్రమంలో కొత్తగూడెం ఏరియా జనరల్ మేనేజర్ ఎం. షాలెం రాజు, సిహెచ్ నవీన్ కుమార్ జిఎం, (ఈ అండ్ ఎం) సిహెచ్‌పిఎస్, ఎస్.వెంకటాచారి, జే.వి.ఆర్.ఓ.సి. పి.ఓ., జే.వి.ఆర్.ఓ.సి కాలరీ మేనేజర్స్ పి.నరసింహారావు, ఎం.వీరయ్య, ఎం శ్రీనివాస్ డివైస్ ఎస్ఈ (ఈ అండ్ ఎం), మనోహర్ ఈఈ (ఈ అండ్ ఎం) మదీనా భాష ఎస్ఈ (సివిల్), డి రమణారెడ్డి, సీనియర్ సెక్యూరిటీ ఆఫీసర్, కె.దేవదాస్ జే.వి.ఆర్.ఓ.సి సీనియర్ పిఓ, కొత్తగూడెం ఏరియా టీబీజీకేఎస్ వైస్ ప్రెసిడెంట్ ఎం.డి.రజాక్, చెన్నకేశవరావు ఫోర్ మెన్, క్రాంతి ఫిట్ సెక్రెటరీ మరియు జే.వి.ఆర్.ఓ.సి బేస్ వర్క్ షాప్ లో పనిచేస్తున్న అధికారులు ఉద్యోగులు పాల్గొన్నారు.



# క్రీడలతో మానసికోల్లాసం

- క్రీడలను ప్రోత్సహించటంలో ముందు వరుసలో సింగరేణి
- క్రీడలకు అనువుగా ప్రకాశం స్టేడియం దశల వారీగా అభివృద్ధి
- సింగరేణి డైరక్టర్ (పా అండ్ ఫైనాన్స్) ఎన్.బలరాం, ఐఆర్ఎస్
- ప్రకాశం స్టేడియం నందు నూతనముగా వాలీ బాల్ కోర్ట్ ఏర్పాటు
- ప్రారంభించిన సింగరేణి డైరక్టర్ (పా అండ్ ఫైనాన్స్) ఎన్.బలరాం, ఐఆర్ఎస్



**శామ్, ఆగష్టు11(కెరటం ప్రతినిధి)**

క్రీడలతో మానసికోల్లాసం కలుగుతుందని, క్రీడలను ప్రోత్సహించటంలో ముందు వరుసలో సింగరేణి ఉంటుందని, క్రీడలకు అనువుగా ప్రకాశం స్టేడియం దశల వారీగా అభివృద్ధి చేశామని సింగరేణి డైరక్టర్ (పా అండ్ ఫైనాన్స్) ఎన్.బలరాం, ఐఆర్ఎస్ తెలిపారు. ప్రకాశం స్టేడియం నందు నూతనముగా రూ.5లక్షలతో ఏర్పాటు చేసిన వాలీ బాల్ కోర్ట్‌ను సింగరేణి డైరక్టర్ (పా అండ్ ఫైనాన్స్) ఎన్.బలరాం, ఐఆర్ఎస్ ప్రారంభించారు. ఈ సంధర్భముగా సింగరేణి డైరక్టర్ (పా అండ్ ఫైనాన్స్) ఎన్.బలరాం, ఐఆర్ఎస్ మాట్లాడుతూ క్రీడలు ఆరోగ్యాన్ని కాపాడుకోవటానికి ఎంతో దోహదపడతాయని అలాగే మానసిక ఒత్తిడి తగ్గించి వినోదం, ఆనందం పెంపొందుతాయ న్నారు. సింగరేణి సంస్థ క్రీడలను ప్రోత్సహించటంలో ముందు వరుసలో ఉంటుంది అని దానిలో భాగముగా ప్రకాశం స్టేడియంను దశల వారీగా క్రీడలకు అనువుగా ఉండేందుకు అభివృద్ధి చేస్తున్నామని, దానిలో భాగముగా వాలీ బాల్ క్రీడాకారుల కోసం ఇంతకు ముందు ఉన్న వాలీ బాల్ కోర్టును రూ.5లక్షల వ్యయంతో ఆధునికరించి ప్రారంభించుకోవటం చాలా సంతోషముగా ఉందన్నారు. సింగరేణియులు, పరిసర ప్రాంత క్రీడకారులు ఈ వాలీబాల్ కోర్టును ఉపయోగించుకుని ఈ క్రీడలో నైపుణ్యం సాధించాలని కోరారు. ఈ కార్యక్రమములో సింగరేణి డైరక్టర్ (పా అండ్ ఫైనాన్స్) ఎన్.బలరాం, ఐఆర్ఎస్‌తో పాటు జిఎం(పర్సనల్) వెల్ఫేర్ అండ్ ఆర్‌సి కే.బసవయ్య, జిఎం(సివిల్) టి.సూర్యనారాయణ, ఏజిఎం (పర్సనల్) కే.శ్రీనివాస రావు, డిజిఎం(సివిల్) రాజ శేఖర్, డిజిఎం(ఈ అండ్ ఎం) రాజీవ్ కుమార్, డివై.ఎస్ఈ (సివిల్) రవి కుమార్, డివై.పిఎం లు సుశీల్ కుమార్, బి.గట్టు స్వామి, జికే.కిరణ్ కుమార్, స్పోర్ట్స్ సుపర్వైసర్ .పోస్ నెట్, వెల్ఫేర్ పిఏ వరప్రసాద్, సీనియర్ క్రీడకారులు మరియు అధికారులు, వెల్ఫేర్ సిబ్బంధి పాల్గొన్నారు.









## కలెక్టర్ ప్రియాంక అలా ను కలిసిన ఎమ్మెల్యే

**శామ్, ఆగష్టు11(కెరటం ప్రతినిధి)**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ ప్రియాంక అలాను కొత్తగూడెం నియోజకవర్గ శాసనసభ్యులు వనమా వెంకటేశ్వరరావు మర్యాదపూర్వకంగా కలిశారు. అనంతరం కలెక్టర్‌తో కొత్తగూడెం నియోజకవర్గం అభివృద్ధిపై ఎమ్మెల్యే వనమా వెంకటేశ్వరరావు చర్చించారు. జడ్పీ వైస్ చైర్మన్ కంచర్ల చంద్రశేఖర రావు, డీసీఎంఎస్ వైస్ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు, కొత్తగూడెం మున్సిపల్ చైర్ పర్సన్ కాపు సీతాలక్ష్మి, వైస్ చైర్మన్ దామోదర్ తదితర ప్రజాప్రతినిధులు కలెక్టర్‌ను కలిసి బొకే అందజేసి శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది.





## ఘనంగా రీజినల్ సెక్రటరీ కూసాన వీరభద్రం పుట్టిన రోజు వేడుకలు

**శామ్, ఆగష్టు11(కెరటం ప్రతినిధి)**

రామవరం టీబీజీకేఎస్ ఆఫీసు నందు తెలంగాణ బొగ్గు గని కార్మిక సంఘం రీజినల్ సెక్రటరీ లికూసాన వీరభద్రం పుట్టినరోజు సందర్భంగా రామవరం టీబీజీకేఎస్ ఆఫీస్ నందు వైస్ ప్రెసిడెంట్ ఎం.డి రజాక్ ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి అందరు తినిపించుకోవడం జరిగింది. రజాక్ మాట్లాడుతూ కుసాన వీరభద్రం సేవలు టీబీజీకేయస్ యూనియన్‌కు ఎంతైనా అవసరమని, తెలంగాణ బొగ్గు గని కార్మిక సంఘం గెలిచే విధంగా కృషి చేయాలని, రాబోయే రోజులలో అందరూ కలిసికట్టుగా టీబీజీకేఎస్ యూనియన్‌ను బలోపేతం చేయాలని తెలియజేస్తూ, కూసాన వీరభద్రంకు టీబీజీకేస్ కొత్తగూడెం ఏరియా తరపు నుండి వారికి హార్దిక జన్మదిన శుభాకాంక్షలు తెలియజేస్తూ, ఇంకా ఎన్నో ఉన్నత పదవులు అధిరోహించాలని, వారు ఆయురారో గ్యాలతో అష్టైశ్వర్యాలతో ఇలాగే ఎన్నో పుట్టిన రోజులు జరుపుకోవాలని ఆశిస్తున్నామని అలాగే ఆర్.సి.హెచ్.పి లో వెల్డర్ గా విధులు నిర్వహిస్తున దూలం ప్రవీణ్ పుట్టినరోజు సందర్భంగా వారు కేక్ కట్ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో గోపు కుమార్ స్వామి, మోహన్ రెడ్డి, భీముడు, ఫిట్ కార్యదర్శిలు చిలక రాజయ్య, ఎస్కే గౌస్,ఎం.డి సత్తార్ పాష, శనిగరపు కుమార్, కే.నట్రాజ్, సుద్దాల నరసింగం, టీబీజీకేఎస్ నాయకులు, సకినాల సమ్మయ్య, గురుమూర్తి, రాధాకృష్ణ, శంకర్ బాబు, పి.ఆర్.సి.రెడ్డి, వెంకట్ స్వామి, రామచారి, నరసయ్య, కొమరయ్య, భరత్, పోశం శ్రీనివాస్, రామ్మేషం రాజు, ఎండి రహీం, పాసి, కే.నాగేశ్వరావు, నరేందర్, నరేష్, యాకూబ్ పాషా, నాగరాజు, కొండల్, రమేష్, హరీష్, మహేష్, సుధీర్, రహమాన్, టీబీజీకేఎస్ నాయకులు, కార్యకర్తలు, ఉద్యోగులు, డిఎల్ఆర్ కార్మికులు, మిత్రులు, శ్రేయోభిలాషులు, అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేశారు.



# పెండింగ్ కేసులు సత్వరం పరిష్కరించాలి

- పర్సనల్, లా విభాగాలు విధుల్లో అలసత్వం తగదు
- కేసులను సత్వరమే పరిష్కరించడానికి సాయశక్తులా కృషి చేయాలి
- సింగరేణి డైరక్టర్ (పా అండ్ ఫైనాన్స్) ఎన్.బలరాం, ఐఆర్ఎస్
- అన్ని ఏరియాల పర్సనల్ అండ్ లా డిపార్ట్మెంట్ అధికారులతో సమీక్ష



**శామ్, ఆగష్టు11(కెరటం ప్రతినిధి)**

సింగరేణి వ్యాప్తంగా పెండింగ్ కేసులు సత్వరం పరిష్కరించాలని, పర్సనల్, లా విభాగాలు విధుల్లో అలసత్వం తగదని, కేసులను సత్వరమే పరిష్కరించడానికి సాయశక్తులా కృషి చేయాలని సింగరేణి డైరక్టర్ (పా అండ్ ఫైనాన్స్) ఎన్.బలరాం, ఐఆర్ఎస్ తెలిపారు. సింగరేణి ప్రధాన కార్యాలయము, కాన్ఫరెన్స్ హాల్ నందు శుక్రవారం సింగరేణి అన్ని ఏరియాల పర్సనల్, న్యాయ శాఖల అధికారులతో సింగరేణి వ్యాప్తముగా ఉన్న పెండింగ్‌లో గల కోర్టు కేసులపై డైరక్టర్(పా అండ్ ఫైనాన్స్) ఎన్.బలరాం సుధీర్ఘముగా సమీక్ష నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా డైరక్టర్(పా అండ్ ఫైనాన్స్) ఎన్.బలరాం మాట్లాడుతూ కంపెనీ వ్యాప్తంగా వివిధ విషయాలకు సంబంధించిన కేసులు పెండింగ్‌లో ఉన్నాయని వీటిని సత్వరమే పరిష్కరించేలా చర్యలు తీసుకోవాల్సిందిగా పర్సనల్, లా విభాగాల అధిపతులకు సంబంధిత సిబ్బందికి ఖచ్చితమైనటువంటి ఆదేశాలు జారీ చేశారు. కంపెనీలో కోర్టు కేసులకు సంబంధించిన వివాదాల పరిష్కారం కోసం న్యాయవ్యవస్థకు సంబంధించిన సిబ్బందిని పటిష్టపరిచామని లా లో అనుభవం ఉన్నటువంటి ఆఫీసర్లనే హైదరాబాదులో నియమించుకోవడం జరిగిందని, అదేవిధంగా ప్రాక్టీస్‌లో ఉన్నటువంటి సీనియర్ లాయర్లని లీగల్ అడ్వైజర్లుగా నియమించుకున్నప్పటికీ కూడా ఇన్ని కేసులు పెండింగ్లో ఉండడం అనేది శోచనీయమని అందరికీ తెలియజేశారు. అదే విధంగా అధికారులు, సిబ్బంది అందరూ కూడా పెండింగ్లో ఉన్న కేసులను సత్వరమే పరిష్కరించడానికి కృషి చేస్తూ అవసరమైతే అడ్వకేట్‌ను కూడా కలిసి ఇంతకు మునుపు వారు ప్రత్యక్షంగా కలిసి కేసులని పరిష్కారం కోసం చేసిన విధంగా ప్రయత్నం చేసేలాగా లా అండ్ పర్సనల్ విభాగానికి సంబంధించిన అధికారులు కృషి చేయాలని తెలియజేశారు. అదేవిధంగా ఒకవేళ కోర్టు కేసుల విషయానికి సంబంధించి నిర్లిప్తత లేదా సోమరితనం ప్రదర్శించినచో వారిపై తగిన చర్యలు తప్పకుండా తీసుకోబడతాయని కాబట్టి అందరూ కూడా వారి పూర్తి సాయశక్తుల ప్రయత్నించి వెంటనే మెమోలు ఫైల్ చేయడము కౌంటర్లు ఫైల్ చేయడం. కోర్టు కేసులకు సంబంధించినటువంటి వాకలత్ తగిన విషయాలన్నిటిని కూడా వెంట వెంటనే సమర్పించాలని అందరికీ ఆదేశాలు జారీ చేయడం జరిగింది. తదుపరి వివిధ ఏరియాలలో పెండింగ్ కేసుల వివరాలు పైన ఆరా తీసి వారందరికీ కూడా సలహాలు సూచనలను సంబంధిత అధికారులకు తెలిపారు. ఈ కార్యక్రమంలో డైరక్టర్(పా అండ్ ఫైనాన్స్) ఎన్.బలరాంతో పాటు జిఎం(పర్సనల్) వెల్ఫేర్ అండ్ ఆర్‌సి కె.బసవయ్య, జిఎం(పర్సనల్) ఐఆర్ అండ్ పిఎం బి.హనుమంతరావు, చీఫ్ ఈఈ అండ్ సిఎస్ఆర్ కవిత నాయుడు, ఏజిఎం(పర్సనల్) కే.శ్రీనివాస రావు, డిజిఎంలు వేణు గోపాల్ రావు, అజయ్ కుమార్, పర్సనల్ మేనేజర్ ముకుంద సత్యనారాయణ, డివై.పిఎం లు ఎల్.తిరుపతి, సుశీల్ కుమార్, సంతోష్ కుమార్, డివై.లా మేనేజర్ ఎం.మల్లేశ్, లా ఆఫీసర్ ఉషా రాణి, పర్సనల్, న్యాయ శాఖ అధికారులు, అన్నీ ఏరియాల పర్సనల్ డిపార్ట్మెంట్, న్యాయ శాఖకు సంబంధించిన అధికారులు పాల్గొన్నారు.



## రెండో ఏఎన్ఎంలను ప్రభుత్వ

# ఉద్యోగులుగా గుర్తించాలి

- ప్రభుత్వం దిగిరాకుంటే ఆగష్టు 16 నుంచి నిరవధిక సమ్మె
- రెండో ఏఎన్ఎంలతోనే వైద్యశాఖలో ఖాళీలు భర్తీ చేయాలి
- ఏఐటీయూసీ రాష్ట్ర కార్యదర్శి నరాటి ప్రసాద్
- జిల్లా కేంద్రంలో భారీ ప్రదర్శన-మానవాహారం



**శామ్, ఆగష్టు11(కెరటం ప్రతినిధి)**

కొత్తగూడెం : అహర్నిశలు శ్రమిస్తూ గ్రామీణ పేదల ఆరోగ్యాలని కాపాడుతున్న రెండో ఏఎన్ఎంలను రాష్ట్ర ప్రభుత్వం గుర్తించి వారిని ప్రభుత్వ ఉద్యోగులుగా పరిగణిస్తూ ఉత్తర్వులు జారీ చేయాలనీ ఏఐటీయూసీ రాష్ట్ర కార్యదర్శి నరాటి ప్రసాద్ డిమాండ్ చేశారు. ఏఐటీయూసీ ఆధ్వర్యంలో శుకవారారం జిల్లా కేంద్రంలో భారీ ప్రదర్శన నిర్వహించిన అనంతరం అమరవీరుల స్తూపం వద్ద మానవఆహారాన్ని నిర్మించి నిరసన తెలిపారు. సందర్బంగా నరాటి మాట్లాడుతూ పదహారు సంవత్సరాలుగా ప్రభుత్వానికి ఊడిగం చేయడం మినహా కనీస వేతనాలు, చట్టబద్దమైన హక్కులకు నోచుకోవడం లేదన్నారు. తమను క్రమబద్దీకరించాలని, భీమా సౌకర్యం కల్పించాలని, సమాన పనికి సమాన వేతనం చెల్లించాలని దశాబ్దాలుగా పోరాడుతున్నా ప్రభుత్వం పెడచెవినపెడుతూ ఉద్యమాలను అణచివేశే కుట్రలు చేస్తోందని విమర్శించారు. ఇతర ప్రభుత్వ రంగాలు, స్కీం ఉద్యోగులపై వరాలజల్లు కురిపిస్తున్న కేసీఆర్ రెండో ఏఎన్ఎంల పట్ల వివక్షత చూపడమేంటని ప్రశ్నిం చారు. ప్రధానమైన క్రమబద్దీకరణ డిమాం డును రాష్ట్ర ప్రభుత్వం, సంబంధిత అధికారుల ద్రుస్తికి తీసుకెళ్లామని స్పందించని పక్షంలో ఈ నెల 16 నుంచి నిరవధిక సమ్మెకు పూనుకోనున్నట్లు తెలిపారు.

ఈ కార్యక్రమంలో విద్యార్థి సమాఖ్య జిల్లా అధ్యక్షు లు జర్పుల ఉపేందర్, సిబ్బంది సజ్జు బేగం, వంక పుష్ప, సొందె పూర్ణ, నారం రాములమ్మ, భూక్యా జ్యోతి, అరుణ, గుగులోత్ శాంతి, కొమరం ఈశ్వరి, సరస్వతి, రమణ, సుమలత తదితరులు పాల్గొన్నారు.






## ప్రకాశం స్టేడియం పరిశీలించిన డైరెక్టర్ పా

**శామ్, ఆగష్టు11(కెరటం ప్రతినిధి)**

సింగరేణి కాలరీస్ కార్పోరేట్ ఏరియా ఆధ్వర్యంలో ఆగస్ట్ 15 వతేదీన కొత్తగూడెం ప్రకాశం స్టేడియం గ్రౌండ్‌లో అత్యంత ఘనంగా జరిగే 77వ స్వాతంత్ర్య దినోత్సవ ప్రధాన వేడుకలలో సింగరేణి ఛైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ ఎన్.శ్రీధర్ ఐఆర్ఎస్ ముఖ్య అతిధిగా పాల్గొనే ప్రధాన వేడుకల వేదికను డైరెక్టర్( పా అండ్ ఫైనాన్స్) ఎన్.బలరాం, ఐఆర్ఎస్ పరిశీలించారు. ఈ సంధర్భముగా డైరెక్టర్( పా అండ్ ఫైనాన్స్) ఎన్.బలరాం మాట్లాడుతూ ముఖ్య అతిధి సంస్థ చైర్మెన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ శ్రీధర్ ఐఆర్ఎస్‌చే జరిగే జాతీయ పతాకావిష్కరణల వేడుకలో సింగరేణి సెక్యూరిటీ సిబ్బంది, పాఠశాలల విధ్యార్ధిని విధ్యార్ధులు, స్కౌత్సాండ్ గైడ్స్,బ్యాండ్ పార్టీ బృందాలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచే గౌరవ కవాతు వందనం (మార్చ్ ఫాస్ట్), ఆహుతులందరిని అలరించే సాంస్కృతిక కార్యక్రమాల ప్రదర్శనలు, వేడుకలకు విచ్చేసే కొత్తగూడెం పట్టణ పరిసరప్రాంత ప్రజలకు ఎటువంటి అసౌకర్యాలు కలుగకుండా చేసే ఏర్పాట్లను పరిశీలించి సంబందిత అధికారులకు ఏర్పాట్లు మరింత మెరుగ్గా ఉండేలా తగు సూచనలు ఇచ్చారు. వర్షం వలన వేడుకలకు అంతరాయం కలుగకుండా తగిన చర్యలు తీసుకునేందుకు చేస్తున్న ఏర్పాట్లను పరిశీలించి తగు సూచనలను సంబందిత అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఎన్.బలరాం, డైరెక్టర్ పా అండ్ ఫైనాన్స్‌తో పాటు వేడుకల కన్వీనర్ జిఎం(పర్సనల్) వెల్ఫేర్ అండ్ ఆర్‌సి కే.బసవయ్య, జిఎం(సివిల్) టి.సూర్యనారాయణ, ఏజిఎం (పర్సనల్) కే.శ్రీనివాస రావు, డిజిఎం(సివిల్) రాజ శేఖర్, డిజిఎం(ఈ అండ్ ఎం) రాజీవ్ కుమార్, డివై.ఎస్ఈ (సివిల్) రవి కుమార్, డివై.పిఎం లు సుశీల్ కుమార్, బి.గట్టు స్వామి, జికే.కిరణ్ కుమార్, స్పోర్ట్స్ సుపర్వైసర్ పోస్ నెట్ తదితరులు పాల్గొన్నారు.